క్లుప్తంగా

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

చండూరు : ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ యాకూబ్ నాయక్ అన్నారు. ఆయన సోమవారం దోనిపాముల, నెర్మట, కొండాపురం గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ రోజు రోజుకు కూలీల సంఖ్యను పెంచడంలో ఉపాధి సిబ్బంది కృషి భేష్ అన్నారు. పనులకు వెళ్లే వారు స్థానిక గ్రామ పంచాయతీలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఏపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ హయాంలోనే బలహీన వర్గాల్లో చైతన్యం

చండూరు(గట్టుప్పల) : ఎన్టీఆర్ హయాంలోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో చైతన్యవంతులయ్యారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలో టీడీపీ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కష్ణమాచారితో కలిసి పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మాక్కెన అప్పారావు, గట్టుప్పల్, మునుగోడు, నాంపల్లి మండల పార్టీ కన్వీనర్లు నెట్టు శ్రీకాంత్, రావెల అంతోని, పార్వతమ్మ నాయకులు పాల్గొన్నారు.

పట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

మునుగోడు : నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో పేదలకు ఇళ్ల నిర్మాణానికి 20ఏళ్ల కిందట పట్టాలు ఇచ్చి తిరిగి రద్దు చేశారని, వాటిని తిరిగి అర్హులైన పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం కలెక్టర్ వినయ్ క్రిష్ణారెడ్డికి మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న వినతిపత్రం సోమవారం అందజేశాడు. ఆ గ్రామంలోని సర్వే నంబర్ 10, 984,985,986 లలో దాదాపు 500మంది నిరుపేదలకు పట్టాలు ఇస్తే ఆ స్థలంలో నీటి సౌకర్యం, సరైన రోడ్డు సౌకర్యం లేని కారణంగా ఇళ్ల నిర్మాణం చేసుకోలేదని పేర్కొన్నారు. దీంతో ఐదేళ్ల కిందట రెవెన్యూ అధికారులు ఆ పట్టాలను రద్దు చేశారని, ఆ పేదలు నేడు ఇళ్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నందునా తిరిగి పట్టాలు ఇవ్వాలని కోరారు.

రాద్ధాంతం చేయొద్దు

నకిరేకల్ : డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్‌పై భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భావోద్వేగంతో మాట్లాడిన మాటలను సోషల్ మీడియాలో రాద్ధాంతం చేయొద్దని టీపీసీసీ నేత దైద రవీందర్ అన్నారు. సోమవారం నకిరేకల్‌లో మీడియాతో మాట్లాడుతూ కొంతమంది సంఘాల ముసుగులో కోమటిరెడ్డిపై కావాలనే రాద్ధాంతం చేస్తున్నారన్నారు. వారి మధ్య ఏమైనా అంతర్గత విషయాలు ఉంటే పార్టీ అదిష్టానం చూసుకుంటుంద న్నారు. ఈ సమావేశంలో గార్లపాటి రవీందర్‌రెడ్డి, కంపాసాటి శ్రీనివాస్, యూసఫ్, చెనగాని రాజశేఖర్, జావాజీ, ప్రమోద్ కుమార్, వంటిపాక నక్షత్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

శాలిగౌరారం : మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు సోమవారం టీపీసీసీ సీనియర్ నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ పరీక్ష సామగ్రిని అందజేశారు.అదేవిధంగా పాఠశాల గ్రంథాలయానికి భారత రాజ్యాంగం, తెలంగాణ రైతు చట్టం పుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

నకిరేకల్ : మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రసూతి వైద్య సంఘం జిల్లా కార్యదర్శి డాక్టర్ రాపోలు మంజుల రఘునందన్, నకిరేకల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మురారి శెట్టి ఉమారాణి అన్నారు. మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్‌లోని శ్రీనివాసా నర్సింగ్ హోంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేశ్, సిబ్బంది పద్మ, సాయి, వినయ్, హరీశ్, శ్రీకాంత్, రాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు



ప్రకాశ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నారబోయిన రవి, తదితరులు

మునుగోడు : ఇటీవల శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా నియమితులైన బండ ప్రకాశ్ ముదిరాజ్‌ను బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నారబోయిన రవి ముదిరాజ్‌తో పాటు మరికొంత మంది నాయకులు సోమవారం హైదరాబాద్‌లో కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధిలో వెనుకబాటుకు గురైన మునగుగోడుకు నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలని కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆ పార్టీ నాయకులు మల్లేష్, నాగరాజు, కిశోర్ పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా ఏఎమ్మార్పీ కాల్వ

- కంపచెట్లతో దర్శనం
- సాఫీగా వెళ్లని నీరు
- ఇబ్బందులు పడుతున్న రైతులు



నకిరేకల్ శివారులో కంపచెట్లతో మూసుకుపోతున్న ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ

నకిరేకల్ : ఏఎమ్మార్పీ కాల్వలు మండల పరిధిలో కంపచెట్లతో దర్శనమిస్తున్నాయి. సాగు నీటి సౌకర్యాలు మెరుగు పరిచేందుకు ఎంతో లక్ష్యంతో నిర్మించిన ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు (ఎస్ఎల్‌బీసీ) ప్రధాన కాల్వ నిండా కంపచెట్లతో నిండిపోయింది. నీరు విడుదల సమయంలో దిగువనకు సాఫీగా నీరు వెళ్లడం లేదు. ఫలితంగా ఈ కాల్వ కింద ఉన్న గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.జిల్లాలో 136కిలో మీటర్ల పొడవు ప్రవహించే ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వకు నకిరేకల్ మండలం చివరిగా ఉంది. నల్లగొండలోని పానగల్లు ఉదయ సముంద్ర నుంచి నకిరేకల్ మండలంలోని నడిగూడెం వద్ద ఉన్న మూసీ రిజర్వాయర్‌లో ఈ ఏఎమ్మార్పీ కాల్వ కలుస్తుంది. ఈ కాల్వ చివరి ప్రాంతంగా ఉన్న నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి మండలాల్లో మొత్తం 30వేల ఎకరాలకు ఈ కాల్వ ద్వారా సాగు నీరందించాల్సి ఉంది. డీ-40 నుంచి చివరి డీ -55 వరకు మొత్తం 16డిస్ట్రిబ్యూటరీ కాల్వల ద్వారా ఈ నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించాలనే లక్ష్యంతో ఈ కాల్వ నిర్మించారు. 12 ఏళ్ల క్రితం 44కోట్లతో డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాల్వలు, పంట కాల్వలు నిర్మించినటప్పటికీ నేటికీ సగం ఆయకట్టు కూడా నేరుగా నీరందించని పరిస్థితి నెలకొంది. ఈ కాల్వ పరిధిలోని చెరువులు, కుంటలను నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లలో సమృద్ధిగా నీరుండి ఎక్కువ గ్రామాలకు పరోక్షంగా ఉపయోగపడుతుంది. కాల్వల్లో పూడిక, కంపచెట్లతో నిండి పోవడంతో ఇబ్బందులు ఎదురువతున్నాయి. వెంటనే వాటిని తొలగించి నీరు సాఫిగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కంపచెట్లు తొలగించాలి



ఏఎమ్మార్పీ కాల్వలో పెరిగిన కంపచెట్లు ఉండడం వల్ల నీరు సాఫీగా వెళ్లడం లేదు. అధికారులు స్పందించి కాలవ్లో పూడికతో పాటు పెరిగిన కంప చెట్లను తొలగించాలి. నీరు సాఫిగా వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– యానాల శ్రీనివాస్‌రెడ్డి, రైతు, నెల్లిబండ

అర్హులకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

- కలెక్టరేట్ ఎదుట బీజేపీ ధర్నా



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ : డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి అర్హులైన వారికి ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకనాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ నల్లగొండ పట్టణశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులకే ఇళ్లు కేటాయించి నిరుపేదలకు అన్యాయం చేశారని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో సరైన విచారణ చేయకుండా అనర్హులను ఎంపిక చేయడం వల్ల డ్రాలో నిరుపేదలకు ఇళ్లు రాకుండా పోయాయన్నారు. ఇప్పటికైనా సరైన గైడ్ లైన్స్ ఇచ్చి శాస్త్రీయ పద్ధతిలో తిరిగి విచారణ జరిపి అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, మాజీ జిల్లా అధ్యక్షుడు వీరెల్లి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, దళిత మోర్చా కార్యదర్శి పోతేపాక సాంబయ్య , నాయకులు దాయం భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు బొజ్జ నాగరాజు , గుర్రం వెంకన్న, నాగిరెడ్డి, దాసరి సాయి, యాదగిరాచారి, నాగం వర్షిత్‌రెడ్డి, ఐతరాజు సిద్దు, పట్టనాధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, ఆవుల మధు, గణేష్, శంకర్, బల్‌రాం, లక్ష్మీప్రసన్న, నీరజ, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ భూమిని పరిశీలించిన అధికారులు



నిర్మాణాలను పరిశీలిస్తున్న మండల అధికారులు, పోలీసులు

శాలిగౌరారం : మండలంలోని బైరవునిబండ గ్రామంలో సర్వే నంబర్ 297, 298, 299లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ 9.20ఎకరాల భూమిని ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎస్ఐ సతీశ్‌లతో కలిసి తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. 'సాక్షి' దినపత్రికలో 'ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమి' అనే శీర్షికన సోమవారం ప్రచురితమైన కథనానికి మండల అధికారులు స్పందించి పరిశీలించగా అక్కడే ఉన్న అక్రమణదారులు ఆ అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అధికారులు విషయాన్ని ఫోన్‌లో సంబంధిత జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల క్రీడా ప్రాంగణంతో పాటు ప్రభుత్వ భూమిని 25మంది ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారుల పరిశీలనలో వెల్లడైంది. దీంతో ఆ భూమిని ఆక్రమించిన 25మందిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని పంచాయతీ కార్యదర్శి పరమేశ్‌ను అధికారులు ఆదేశించారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు 25మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా : వీరేశం

చిట్యాల : బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆపదలో అండగా ఉంటానని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల పట్టణంలోని పలువురు పార్టీ నాయకులను సోమవారం ఆయన పరామర్శించి మాట్లాడారు. పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న బెల్లపు ప్రవీణ్, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన జహీరొద్దిన్, పల్లెపాటి సత్యనారాయణను ఆయన పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. పట్టణానికి చెంది జంపాల వెంకన్నకు హెర్ కటింగ్ షాపు నిర్వహణకుగాను రూ.15వేలను అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నాయకుడు కర్నాటి లింగస్వామి ఆయన పరామర్శించారు. అనంతరం చిన్నకాపర్తి గ్రామానికి హెచ్చు స్వామి భార్య లిఖిత మృతి చెందిడంతో ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ, బట్టు అయిలేష్, ఏర్పుల పరమేశ్, కుక్కల మోహన్, అశోక్, శ్రీను, సైదులు, నవీన్, భిక్షం, రాజు పాల్గొన్నారు.



ప్రవీణ్‌ను పరామర్శిస్తున్న వేముల వీరేశం

వైభవంగా పార్వతీ రామలింగేశ్వరుల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

చండూరు : మండలం పరిధిలోని తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పార్వతీ రామలింగేశ్వరుల కల్యాణం సోమవారం శివనామ స్మరణతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 4.45 గంటలకు పండితులు వేద మంత్రోచ్ఛరణ మధ్య పార్వతి రామలింగేశ్వరస్వామి కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణానికి స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పట్టు వస్త్రాలతో పాటుగా వడి బియ్యంతో హాజరై స్వామి అమ్మవార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కృష్ణారెడ్డి , జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎస్ఐ నవీన్‌కుమార, సర్పంచ్ రాములమ్మ, ఎంపీటీసీ పల్లె వెంకన్న, ఎత్తైపు మధుసూదన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, నాయకులు కోడి వెంకన్న, ఉజ్జిని అనిల్ రావు, భూతరాజు దశరథ సైదులు, తాందారి రవి పాల్గొన్నారు.

ఉద్యోగుల వేతనాల్లో కోత విధించొద్దు



ఏఓ శశిధర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

నల్లగొండ టౌన్ : అధిక సెలవులు తీసుకుంటున్నారన్న కారణంగా నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సు ఉద్యోగుల వేతనాల్లో కోత విధించడం మానుకోవాలని ఏఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవెందర్‌రెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల ఎన్‌హెచ్‌ఎం ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవెందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 35సెలవులు వాడుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు కేవలం నెలకు మూడు మాత్రమే వాడుకోవాలని, ఎక్కువ సెలవులు తీసుకుంటే వేతనాల్లో కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వర్కింగ్ ఉమెన్స్‌కు ఇచ్చే ఐదు సెలవులు కూడా ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథుల లెనిన్, స్వాతి, ఎం.అనిత, పి.నాగలక్ష్మి, సుమలత, సునీత పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

మునుగోడు : కంటి చూపు సమస్యలు కలిగిన ప్రతి ఒక్కరికి మెరుగైన చికిత్సలు అందించేందుకు గ్రామాలల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగుని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొవాలని ఎంపీపీ కర్నాటి స్వామి అన్నారు. మండలంలోని చల్మెడ గ్రామంలో సామవారం కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ కర్నాటి మహేశ్వరి, ఎంపీఓ సుమలత, పగిళ్ల సతీష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకే 'కంటి వెలుగు'

నార్కట్‌పల్లి : అంధత్వాన్ని నివారించేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వలిగొండ కలమ్మ, జిడికల్ ఉపసర్పంచ్ బత్తిని రాంబాబు, బత్తిని రమేష్, శ్రీను, లింగస్వామి, అనిల్, ప్రియాంక, రమేస్, పంచాయతీ కార్యదర్శి శారదతో పాటు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నరేందర్‌రెడ్డి

బాలికల అక్రమ రవాణాను అరికట్టాలి

కట్టంగూర్ : బాలికల అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని నకిరేకల్ సీడీపీఓ అస్రా అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు నిర్వహించిన స్వరక్ష డే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సువర్ణ, హెచ్‌ఎం ఆర్ జ్యోతి, ప్రజ్వల టీం సభ్యులు, అంగన్‌వాడీ టీచర్స్ భిక్షవమ్మ ఉన్నారు.



మాట్లాడుతున్న సీడీపీఓ అస్రా

సుధాకర్‌గౌడ్‌కు ఎంపీ క్షమాపణ చెప్పాలి



మాట్లాడుతున్న బీసీ నాయకులు

మునుగోడు : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జైలు జీవితం అనుభవించినా బీసీ నాయకుడు చెరుకు సుధాకర్‌ను తన నోటికి వచ్చినట్లు బూతులు తిట్టినా ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెంటనే సుధాకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని మాజీ జెడ్పీటీసీ, చండూరు మార్కెట్ వైఎస్ చైర్మన్ జాజుల అంజయ్య గౌడ్ డిమాండ్ చేశాడు. సోమవారం మునుగోడులో వివిధ పార్టీలకు చెందిన బీసీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ 30ఏళ్ల కాలంగా ప్రజల కోసమే పనిచేస్తున్న సుధాకర్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే తన నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడన్నారు. ఈ సమావేశంలో ఊకొండి ఎంపీటీసీ పోలగొని విజయలక్ష్మిసైదులు, పీఏసీఎస్ డైరక్టర్ జిట్టగోని యాదగిరి, మారగోని అంజయ్యగౌడ్, మాదగోని రాములు గౌడ్, యాదయ్య గౌడ్, లింగస్వామి, కిరణ్‌కుమార్, రవి, పంతంగి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ గౌడ్‌పై భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కేతేపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు దోమలపల్లి సంపత్ సోమవారం స్థానిక చౌరస్తాలో దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

నకిరేకల్ : ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను చేనేత కార్మికులు వినియోగించుకుని లబ్ధిపొందాలని చేనేత జౌళీశాఖ నల్లగొండ సహాయ సంచాలకులు జె.రంజిత్ సూచించారు. స్థానిక సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన చేనేత సహకారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక పద్ధతులను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సంఘానికి సంబంధించిన షాపు లీజు విషయంలో అశోక్ అనే వ్యాపారీ లీజును రద్దు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో సంఘం మాజీ అధ్యక్షుడు చిలుకూరి లక్ష్మీనర్సయ్య, రావిరాల మల్లయ్య, సంఘం ప్రతినిధులు చిలుకూరి జనార్దన్, పొట్టబత్తుల వెంకటేశం, యలగందుల కృష్ణమూర్తి, పద్మయ్య పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్రిగూడ : మండలంలోని కొట్టాల గ్రామానికి చెందిన బుర్ర గోపాల్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.50వేల సీఎం సహాయ నిధి చెక్కును సోమవారం నామాపురం బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉరిపక్క నగేశ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర సంఘం జిల్లా అధ్యక్షుడు గంటా కృష్ణ, ఉపసర్పంచ్ శేఖర్, నాయకులు భిక్షం పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని ప్రగతి, సాయి విద్యానికేతన్ పాఠశాలల్లో, వెలిమినేడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులు, అధికారులుగా వ్యవహరించి విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరుమడ్లలో నిర్వహించిన కార్యాక్రమంలో కరస్పాండెంట్ గుత్తా మహేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పంతంగి నర్సింహ, వెలిమినేడులో ఆ గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నర్సింహ, హెచ్‌ఎం శ్రీదర్, నర్సిరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ ఆవుల నర్సింహ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



ఇళ్ల పట్టాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్

చిట్యాల : పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల పట్టణంలోని రెండో వార్డుకు చెందిన ముగ్గురికి జీఓ నంబర్ 58ద్వారా ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ల పట్టాలను సోమవారం ఆయన అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ కోనేటి క్రిష్ణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, నాయకులు బొందయ్య, శేఖర్, యాదయ్య, జిట్ట చంద్రకాంత్ శివ పాల్గొన్నారు.

నేటి నుంచి రాజగోపుర ప్రతిష్ఠాపన ఉత్సవాలు

శాలిగౌరారం : మండలకేంద్రంలోని ప్రాజెక్టువద్ద ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద నిర్మితమైన ముఖద్వార రాజగోపుర కలశ ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం ప్రారంభం కానున్నాయి. మూడు రోజులపాటు నిర్వహించనున్న ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో మంగళవారం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, రుత్విక్‌కరణం, రక్షాబంధన, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ, మూర్తికుంభావాహన, వాస్తుహోమం, వాస్తుబలి, బుధవారం ఆరాధన జపపారాయణాలు, హోమాలు, పంచవింశతి కలశస్థాపన, జలాధివాసం, అభిషేకాలు, ఛాయాదివాసములు గురువారం ఆరాధన హోమాలు, కళాన్యాసం, జీవతత్వన్యాస హోమం, రత్నన్యాసం, ఉదయం 7.21 గంటలకు రాజగోపార కలశ ప్రతిష్ఠాపన, దృష్టికుంభం, కూష్మాండలి, మహాపూర్ణాహుతి, మూర్తికుంభాభిషేకం, శాంతి కల్యాణం, మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు తెలిపారు. ఈ రాజగోపురాన్ని రామగిరి గ్రామానికి చెందిన విశాంత్ర వ్యాయామ ఉపాధ్యాయుడు చామల రాంరెడ్డి-సృజన వారి కుమారుడు చామల వీరేశ్‌రెడ్డి-వాణి దంపతులు దాతృత్వంతో నిర్మించినట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు.







'డబుల్' కష్టాలు

నల్లగొండ పట్టణంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారితో కలెక్టరేట్ వద్ద సందడి నెలకొంది. అలాగే జీరాక్స్ సెంటర్లు కిటకిటలాడాయి. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వికలాంగులు, ప్రజలు ఇబ్బంది పడ్డారు. పలువురు దరఖా స్తుదారులను కలెక్టరేట్‌లోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు.

– సాక్షి,ఫొటోగ్రాఫర్ , నల్లగొండ

వచ్చేది బీజేపీ ప్రభుత్వమే



నియామకపత్రం అందజేస్తున్న శ్రీధర్‌రెడ్డి

నల్లగొండ రూరల్ : వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ మండలంలోని మెళ్ల దుప్పలపల్లికి చెందిన బోనగిరి అనిల్‌ను పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ అతడికి సీనియర్ నాయుడు మధుసూదన్‌రెడ్డితో కలిసి నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్‌ను గద్దె దించుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నర్సింహ్మా, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీఓ భవన్‌లో మహిళా దినోత్సవం



టీఎన్‌జీఓ భవన్‌లో మహిళా ఉద్యోగుల సాంస్కృతిక ప్రదర్శన

నల్లగొండ టౌన్ : స్థానిక టీఎన్‌జీఓ భవన్‌లో సోమవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు ఆటలు, పాటలు, క్విజ్, డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్, టీఎన్‌జీఓ రాష్ట్ర కార్యదర్శి మాధవి, టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ కుమార్‌లు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు ఎల్లవేళలా టీఎన్‌జీఓ అండగా ఉంటుందన్నారు. ఈ నెల 8న టీఎన్జీఓ భవన్ నిర్వహించే కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా ఉపాధ్యక్షురాలు రమాదేవి, తబిత, మంగ నాయక్, వెంకటరమణ, రేణుక, నళిని, శైలజ, లక్ష్మి, సోమేశ్వరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్